సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
సోమవారం | 5 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8

## పోలీసులు మీ సేవలకు జోహార్లు

మేడారం జాతరలో ముందస్తు ఏర్పాట్లపై శ్రమిస్తున్న పోలీసులు

నిరంతరాయంగా సేవలు

విధి నిర్వహణలో భక్తుల నుండి ప్రశంసలు




2 లో



# చేజిక్కేనా

### హస్తం సీటు ఎవరికో

### కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం తీవ్రమైన పోటీ

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్..

అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ హడావుడి ముగియగానే పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించింది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో జోష్ మీద ఉన్న కాంగ్రెస్ నేతలు పార్లమెంట్ ఎన్నిలకు సిద్ధం అవుతున్నారు. ఎన్నికల్లో తెలం గాణ నుంచి అత్యధిక స్థానాలకు గెలుచుకోవడం ద్వారా జాతీయ స్థాయి లోనూ సత్తా చాటాలని నేతలు పట్టుదలగా ఉన్నారు.ఈ నేపథ్యంలో బరిలో నిలిచే అభ్యర్థుల కోసం

దరఖాస్తులను ఆహ్వానించింది. వరంగల్, మానుకోట ఎంపి స్థానాలలో కాంగ్రెస్ టికెట్‌పై హేమా హేమీలు ఆశలు పెట్టుకున్నారు.ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధిష్టానం పావులు కదుపుతుండటంతో టికెట్ ఆశించే అశావహుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, మాజీ ఎంపిలు, మిగతా 2లో..

## పాఠశాల లేక పశువుల కొట్టమా

పాఠశాల పరిసరాలపై పగబట్టిన తండావాసి

విద్యార్థుల భవిష్యత్తుపై చెలగాటం వద్దంటున్న ఉపాధ్యాయులు



2 లో

## రోజురోజుకు మేడారానికి పెరుగుతున్న భక్తుల రద్దీ

భక్తులతో నిండిన అమ్మవారి గద్దెలు

వాహనాల ట్రాఫిక్ జామ్ కాకుండా

జిల్లా ఎస్పీ భద్రత ఏర్పాట్లు

తాడ్వాయి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు.అమ్మవార్లకు పసుపు కుంకుమ సీరె,సారె,పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. ముందుగా జంపన్న వాగు దగ్గర పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించి అనంతరం గద్దెలకు చేరుకోవడంతో మిగతా 2లో..



## కేఎల్ఎన్ రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి ఆధ్వర్యంలో నాయనికి సన్మానం



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్: హన్మకొండ 51 వ డివిజన్లో కేఎల్ఎన్ రెడ్డి కాలనీ ఆర్కె రెసిడెన్సి లో కేఎల్ఎన్ రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి అధ్యక్షుడు జి. వీరా రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ సంధర్భంగా కేఎల్ఎన్ రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి వారు పలు సమస్యలను వివరించగా నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాలనీ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డాక్టర్ విద్యా గౌతమ్ డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ కాంప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ రెడ్డి కాలనీ డెవలప్మెంట్ సేవా సొసైటి అధ్యక్షులు జి. వీరా రెడ్డి, జి. సత్యనారాయణ, జి.మాధవ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజీ రెడ్డి, సి.హెచ్ మడుసూధన్, డివిజన్ అధ్యక్షులు కొండా నాగరాజు, రాజ్ గోపాల్, కుందూరు జయశ్రీ, జి. కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు మీ సేవలకు జోహార్లు



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) : మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతర. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరలో రాష్ట్ర అధికార యంత్రాంగం మొత్తం మేడారంలోనే కొలువు తీరుతుంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు దక్కించుకొని కోటి మందికి పైగా భక్తులను తమ గద్దెలకు చేర్చుకొని సమ్మక్క సారలమ్మ జాతరలో అన్ని శాఖల అధికారుల సేవలు అనిర్వచనీయం. అయితే ప్రధానంగా జాతర నిర్వహణ విజయవంతం లో పోలీసుల పాత్ర, వారి సేవలు వెలకట్టలేనివి. జాతరకు ముందు గత 30 రోజులుగా నిత్యం లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు వచ్చి తలకు మొక్కులు తీర్చుకొని క్షేమంగా గమ్యాలు చేరుతున్నారంటే అందులో ప్రముఖ పాత్ర మాత్రం పోలీస్ శాఖ అధికారులు సిబ్బందిదే.. 24/7 గత నెల రోజులుగా పోలీసు అధికారులు ట్రాఫిక్ నియంత్రణలో చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ భక్తులను ఆకట్టుకుంటుంది. కుటుంబ సభ్యులకు దూరంగా తల్లుల సేవలో తరించుకోవాలని భావనను కలగజేస్తూ పోలీసులు విధి నిర్వహణలో భాగస్వామ్యం అవుతున్నారు. పని ఒత్తిడిలో భక్తులపై, మరికొన్ని విభాగాలపై ఆధిపత్యం చూపుతున్నారని అపవాదులు మూట కట్టుకున్న పోలీస్ అధికారుల సేవలు మాత్రం అందరిని మెప్పించేలా ఉన్నాయి. ట్రాఫిక్ నియంత్రణలో స్వయంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ గత కొన్ని రోజులుగా రంగంలోకి దిగి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పనిచేస్తుండడం భక్తులను ఆశ్చర్యాన్ని గురి చేయడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసులను తమ బాధ్యతను మరింతగా పెంపొందిస్తున్నారు. అంతేకాక సహచర పోలీసు అధికారులకు సిబ్బందికి స్ఫూర్తిని నింపుతున్నారు. ఏది ఏమైనా మేడారం జాతరలో పోలీసుల పాత్ర మాత్రం అమోఘం.



# చేజిక్కేనా

మొదటి పేజీ తరువాయి..

మాజీ మంత్రులు, రాష్ట్ర ముఖ్య నేతలు బరిలో దిగేందుకు అసక్తి చూపుతున్నారు. దీంతో ఎంపి టికెట్లకు పోటా పోటీ వాతావరణం నెలకొంది. పార్టీ కోసం తాము చేసిన సేవలను అధిష్టానం గుర్తించి అవకాశం కల్పించాలని కొందరు, ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉన్నందున తమకు ఆర్థిక బలం ఉందని మరి కొందరు అధిష్టానం దృష్టికి తీసుక వెళ్లడమే కాకుండా టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తమ గాడ్ ఫాదర్స్ ద్వారా పిసిసి నుంచి ఏఐసీసీ నాయకుల వరకు పైరవీలు మొదలు పెట్టారు. ప్రధాన నాయకులను, సీఎం, మంత్రులను కలిసి తమకు టికెట్ ఇవ్వాలని కోరుతున్న నాయకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది.

### కాంగ్రెస్కు అండగా...

శాసన సభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ కూడా ప్రధాన పాత్ర పోషిం చింది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్కు రెండు మంత్రి పదవులు , విప్ పదవు లు దక్కాయి. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్, అదేవిధంగా మహబూబాబాద్ పార్లెమెంట్ నియోజకవర్గం ఎస్టీ రిజర్వ్ . శాసన సభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు అండగా నిలవడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిత్వం ఆశి స్తున్న వారి సంఖ్య పెరుగుతుంది. ఎందుకంటే ఇటీవల జరిగిన శాసన సభ ఎన్ని కల్లో వెలువడిన ఫలితాలే కారణం. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప రిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే శాసన సభ ఎన్నికల్లో ఆరింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఒక స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలిచారు. మిగితా పాలకుర్తి, వర్ధన్నపేట, వరంగల్ పశ్చి మ, వరంగల్ తూర్పు , పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, కొండా సురేఖ , రేవూరి ప్రకాశ్రెడ్డి , గండ్ర సత్యనారాయణ రావులు విజయం సాధించారు. దీంతో ఆరు ని యోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నందున వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి హస్తం అభ్యర్థిత్వం దక్కితే గెలిచినట్లేనని భావన ఆశావహుల్లో నెలకొంది. దీంతో కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్ర పోటీ ఏర్పడింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం సమన్వ య కర్తగాఅటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొం డా సురేఖ ను నియమించింది. అదేవిధంగా మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాలు ఉండగా ఆరు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. మాను కోట పార్లమెంట్ నియోజకవర్గానికి మంత్రి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలో ఉంటే గెలుపు పక్కా అన్నట్లు అభ్యర్థులు భావి స్తున్నారు.

### సీటు ఎవరికో.....

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసేందుకు పలువురు అశావహులు హస్తిన బాట పట్టారు. దీంతో సీటు ఎవరికి దక్కుతుందనే చర్చ నెలకొంది. ఇప్పటికే ఆయా స్థానాలకు పోటీ చేయాలనుకున్న వారి వివరాలను డిసిసి అధ్యక్షులు గత నెల 30 నాటికే పంపించినట్లు నేతలు పేర్కొంటున్నారు. బలమైన అభ్యర్థుల పేర్లను ఏసిసి రాష్ట్ర ఇన్చార్జ్ దీపా దాస్ మున్షీకి పంపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఒక్కో డిసిసి నుంచి బలమున్న నేతల పేర్లను పంపాలని కోరినా స్థానికంగా ఉన్న ఒత్తిడి వల్ల ఆశావహులు పేర్లు పెరుగుతుంది. వరంగల్ టికెట్ సుమారు 9 మంది నేతల పేర్లతో పిసిసి కి సీల్ కవర్ను పంపించినట్లు సమాచారం. తరువాత పార్టీ ఇంకా ఎవరైనా అర్జీలను పెట్టుకోవాలని సూచిం చడంతో ఈ రెండు స్థానాల కోసం వరుస కట్టారు. రిజర్వు స్థానం అయిన వరంగల్ టికెట్ ఇవ్వాలని డాక్టర్లు, ఉన్నతాధికారులు , వి శ్రాంతి ఉద్యోగులు కూడా టికెట్లు అశిస్తున్నారు.

## పాఠశాల లేక పశువుల కొట్టమా



బయ్యారం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని మిరియాల పెంట గ్రామపంచాయతీలోని పత్యాతండ ప్రాథమిక విద్యాలయంలో అదే గ్రామపంచాయతీకి రేణ్యా నాయక్ గత కొంతకాలంగా పాఠశాల ఆవరణలోని గల మైదానంలో చెత్తాచెదారం వేస్తూ పాఠశాలలో పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాడు.దీనివలన పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆటంకంగా మారిందన్నారు. విద్యార్థులు ఆట్లాడుకునే స్థలంలో ఇలా మురికి చెత్త చెదారం వేయడం వల్ల విద్యార్థుల ఆరోగ్య క్షీణించి వారి భవిష్యత్తు అంధకారంగా మారిందని ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. ఈ చెత్తని ఇలా ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించగా ప్రశ్నించిన ఉపాధ్యాయులపైనే కొంతమంది గ్రామస్తుల ప్రోత్బలంతో తిరుగుబాటు చేస్తు నా స్థలము నా ఇష్టం అడగడానికి మీరు ఎవరు అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గ్రామ కార్యదర్శికి అనేకసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని గ్రామ కార్యదర్శి కూడా పాఠశాల కేటాయించబడిన స్థలాన్ని పాఠశాలకే ఉంచాలని ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ పెద్దల సమక్షంలో అనేకసార్లు పంచాయితీ పెట్టించి మాట్లాడించిన సదరు, తండావాసి అయిన రేణ్యా నాయక్ ఏమాత్రం స్పందించకపోవడంతో, ఉన్నతాధికారులను కూడా సంప్రదించి పలుమార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు . ఇకనైనా గ్రామ పెద్దలు మరియు ఉన్నతాధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి పాఠశాలకు కేటాయించబడిన పాఠశాల మైదానంలో చెత్తాచెదారం వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు.



## రోజురోజుకు మేడారానికి పెరుగుతున్న భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి..

అమ్మవారి గద్దెలు భక్తులతో కిటకిటలాడాయి. మేడారం పూర్తిగా జన సముద్రంగా మారింది. జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేసిన అనంతరం బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు చేశారు.బట్టలు మార్చుకునేందుకు గదులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భక్తులుకోరుతున్నారు. ప్రైవేటు వాహనాలలో భక్తులు రాకతో చింతల్ క్రాస్, ఊరటం స్తూపం,కొత్తూరు, చిలకలగుట్ట ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిపోయాయి. తాడ్వాయి నుండి మేడారం నార్లాపూర్ నుంచి మేడారం రోడ్లపై వాహనాల వాహనాలు ట్రాఫిక్ జాం కాకుండా జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు . పసర సీఐ శంకర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా కంట్రోల్ చేశారు. తప్పిపోయిన వారికోసం ప్రత్యేకంగా మైకు ద్వారా అనౌన్స్మెంట్ ఇస్తున్నారు. త్రాగునీరు మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.





### ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుల ఆధ్వర్యంలో

# సర్పంచులకు విరమణ ఘన సన్మానం



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య): గత పది సంవత్సరముల నుండి పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం నిలబడి సర్పంచులుగా పదవులు చేపట్టి ఎన్నో కష్టాలను అనుభవించి పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో ఎన్నో ఒడిదుడుకులను ఎన్నోదుర్మార్గమైన ఇబ్బందులను ఎదుర్కొని నిక్సాన కాంగ్రెస్ కార్యకర్తలుగా లీడర్లుగా,నమ్మిన బంటుగా అధికారం లేకున్నా పార్టీ వీడకుండా ఔన్నత్యాన్ని చాటుకున్న మహబూబాబాద్ నియోజకవర్గ సర్పంచులకు వారి కష్టాలను గుర్తించి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నాడు సర్పంచులకు సన్మాన మరియు పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి వారిని శాలువాలతో సత్కరించి గుర్తుండే విధంగా వారి పేరు మీద ఉండే షీల్ ను బహుమతిగా బహూకరించారు.ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను,నాయకుడిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని రానున్న ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయాలని సూచించారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాల్లో ఉండాలని,ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గ



ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సర్పంచులు పాల్గొని వారు మాట్లాడుతూ ఏ పార్టీ కూడా ఎన్నడు చేయని విధంగా మమ్ములను గుర్తించి ఈ విధంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలను తెలియజేశారు.

# గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి




### కేంద్ర ప్రభుత్వానివి కార్మిక వ్యతిరేక విధానాలు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఈసంపెల్లి

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లాప్రధానకార్యదర్శి ఈసంపెల్లిబాబు పిలుపునిచ్చారు. ఆదివారం ఓపట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్మిక కర్షక మండల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసిందన్నారు. ప్రజల సంపద అంబానీ,అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండి పెట్టే రైతాంగం పై అనేక భారాలు మోపిందన్నారు.ఏ ప్రభుత్వం చేయని విధంగ ఆహార వస్తువుల పై జీఎస్టీ విధించి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల పై భారాలు మోపిందని, రైతువ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను బలవంతంగా భూముల నుండి వెళ్ళగొట్టే ప్రయత్నం చేసిందని, రైతాంగ ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నప్పటికి అవే విధానాలను దొడ్డిదారిన అమలు చేస్తున్నదని విమర్శించారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి కార్మికవ్యతిరేక 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని, ఉపాధి కూలీల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పిబ్రవరి 16న సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెలో బాగంగా గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన కుమార స్వామి,కట్కూరి శ్రీనివాస రెడ్డి, పెండ్యాల సారయ్య,రుద్రారపు లక్ష్మి,కత్తి చిన్న కట్టయ్య, గట్ల నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు

### మానుకోట గంగపుత్ర ఫిషర్ మ్యాన్స్ సంఘం ఆధ్వర్యంలో

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య):పట్టణంలోని గంగపుత్ర ఫిషర్మన్స్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను అధ్యక్షులు పొక్కుల కాంతారావు గృహమునందు కార్యవర్గం,సభ్యుల సమక్షంలో క్యాలెండర్ ను ఆదివారం ఉదయం 11 గంటలకు ఆవిష్కరించారు,అధ్యక్షులు పొక్కుల కాంతారావు మాట్లాడుతూ 2024వ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ,ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డోలి శేఖర్,కోశాధికారి పొక్కుల సంతోష్,గౌరవఅధ్యక్షులు గుడిబోయిన వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు డోలు సాంబయ్య, ఉపాధ్యక్షులు అంకాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పొక్కుల శ్రీనివాస్,మరియు కార్యవర్గ సభ్యులు ఆవారీ యాకయ్య,నాగుల శ్రీధర్,మైస వెంకటేశ్వర్లు నాగుల ప్రసాదు,డోలి వెంకటేశ్వర్లు,డోలి రాజశేఖర్ పొక్కుల కిట్టు,దేశబోయిన గురునాథ్,మింగు శ్రీనివాసరావు,గోపు దుర్గాప్రసాద్ ముఖ్య సలహాదారులు దేశ బోయిన రాధాకృష్ణ,దేశ బోయిన శ్రీకాంత్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కోట గుళ్ళు అభివృద్ధిలో

## అందరూ భాగస్వాములు కావాలి

### జిల్లా ప్రధాన ఆసుపత్రి

### సూపరెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్

### కుటుంబ సభ్యులతో ఆలయంలో పూజలు



గణపురం ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: కోటగుళ్ళ అభి వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, సుమతి దంపతులు అన్నారు. ఆదివారం వారి కుమారుడు కరణ్ జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి గణపతికి, గణపేశ్వర స్వామివారికి అభిషేకం నందీశ్వరునికి భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గోశాలలో పనిచేసే వారికి రూ.20 వేల వేతనాన్ని కుమారుడి జన్మదినం సందర్భంగా అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు వేతనాన్ని అందజేసిన డాక్టర్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సేవాలాల్ మహారాజ్ గారి 285వ జయంతి వేడుకలను

# జయప్రదం చేయండి



### జయంతి వేడుకల కరపత్ర ఆవిష్కరణ - సేవాలాల్ సేన

మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట జిల్లా కేంద్రంలోని ఆదివారం మార్వాడి సత్రంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతునందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధారవత్ మోతిలాల్ నాయక్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గారి 285 వ జయంతి వేడుకలను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా మానుకోట జిల్లా లోని 18 మండల కేంద్రాలలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని,ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ గారి జయంతిని అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని,మరియు నియోజకవర్గానికి 20 లక్షల రూపాయల చొప్పున 10 కో ట్ల రూపాయలు నిధులు కేటాయించాలని అన్నారు.జయంతి వేడుకలలో ప్రతి ఒక్క బంజారా బిడ్డ పాల్గొనాలని, అలాగే హర్ ఘర్ లగాడో భోగ్ అంటే ప్రతి బంజారా బిడ్డ ఇంటి ముందు సేవాలాల్ మహారాజ్ గారిని స్మరిస్తూ భోగ్ నిర్వహించాలని అన్నారు. ఆరోజు సెలవు గనుక ఇవ్వకపోతే బంజారా ఉద్యోగస్తులందరూ సెలవు పెట్టుకోవాలని అన్నారు. జయంతి కరపత్రాల ఆవిష్కరణ చేసి రేపటినుండి అన్ని మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు కరపత్రాలను ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని,లాంబడి సంప్రదాయాలను గౌరవించాలని, వెంటనే నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేయాలని అన్నారు.సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి జయంతి వేడుకలను ఘనంగా నిర్విహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహిళా సేన ప్రధాన కార్యదర్శి లకావత్ పద్మ బాయి, మహిళాసేన జిల్లా అధ్యక్షురాలు భూక్య స్రవంతి మోహన్ నాయక్,జిల్లా ఉపద్యక్షురాలు బానోత్ పూజ బాయి, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్, ధర్మసోత్ నారాయణ్ సింగ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్ రాంబాబు నాయక్, జిల్లా అధికార ప్రతినిది మాలోత్ సురేష్ నాయక్ జిల్లా కార్యదర్శి బానోత్ రెడ్యా నాయక్,పట్టణ అధ్యక్షులు బొడ దిలిప్ నాయక్,కార్మిక సేన జిల్లా కార్యదర్శి బాలాజీ నాయక్,కార్ యూనియన్ పట్టణ అధ్యక్షులు బానోత్ ప్రసాద్,పట్టణ కార్మిక సేన నాయకులు జర్పుల దేవేందర్ నాయక్ ,కేసముద్రం మండల అధ్యక్షులు బానోత్ నరేందర్ నాయక్,గూడూరు మండల అధ్యక్షులు అజ్మీరా కళ్యాణ్ నాయక్,ఇనుగుర్తి మండల అద్యక్షులు బాణోత్ నరేష్ నాయక్,డోర్నకల్ మండల అధ్యక్షులు భూక్య బాలు నాయక్,సీరోలు మండల అద్యక్షులు గుగులోత్ అఖిల్ నాయక్,కురవి మండల నాయకులు భూక్య నరేష్ నాయక్,చిన్నగూడూర్ మండల నాయకులు బాదవత్ సురేష్ నాయక్,బానోత్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



---

## ఎత్తు బంగారంపై నిబంధనలు ఎత్తివేయాలి

### ప్రముఖ సామాజిక కార్యకర్త డా. సుతారి సతీష్



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరలో ఎక్సైజ్ శాఖ అధికారులు విధించిన నిబంధనలను వేయాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సుతార్ సతీష్ కోరారు. ఆసియా ఖండం లోనే అతిపెద్ద జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అని ఒక్కో జాతరకు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది అని అన్నారు. అదేవిధంగా, మేడారం జాతరలో చాలా ప్రధానమైంది ఎత్తు బంగారం (బెల్లం), ఎదురుకోళ్లు సమర్పించ డం. బంగారం సమర్పించకుండా ఏ భక్తుడు కూడా మేడారం జాతర పూర్తిచేసుకోలేడు. అలాంటిది, బెల్లం పక్కదారి పట్టకుండా కొనుగోలుదారుల నుంచి ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్, ఇంటి చిరునామా తీసుకోవాలని ఎక్సయిజ్ అధికారులు ఆదేశించడం భక్తులను జాతరకు దూరం చేయడమే అవుతుందని సామాజిక కార్యకర్త డా. సుతారి సతీష్ తెలిపారు. భక్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వారి వ్యక్తిగత జీవితాలకు ఆటంకం కలిగించడమే అని, ఈ సమాచారం ద్వారా భక్తుల కు భవిష్యత్తులో ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా ఎక్సయిజ్ శాఖ బాధ్యత వహిస్తుందా అని ప్రశ్నించారు. ఇలాంటి పనికిమాలిన ఆదేశాలు నిలిపివేసి, నిజంగా పక్కదారి పట్టే బెల్లంపై, అట్టి వ్యక్తులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలె గాని, సాధారణ భక్తులకు ఇబ్బంది కలిగించొద్దని హితవు పలికారు. ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీసి, జాతరను సాధారణ ప్రజల నుండి దూరం చేయడమే అవుతుందని, ఇట్టి నిబంధనలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

---



### స్వామివారిని దర్శించుకున్న

## హైకోర్టు జడ్జి నంద

భూపాలపల్లి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ నంద స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వారు పవిత్ర పుణ్య నదియైన త్రివేణి సంగమం చేరుకొని గోదావరి మాత కి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారు ఆలయం చేరుకోగా రాజగోపురం వద్ద ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా పూర్ణ కుంభ స్వాగతం పలికారు స్వామి వారికి ప్రత్యేక పూజలు పాలభిషేకాలు, శుభనంద (పార్వతి) దేవి అమ్మ వారి కీ కుంకుమ అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్ర శ్రీనివాస్ , ఆలయ ధర్మకర్త శ్యాం సుందర్ దేవడా, భూపాలపల్లి జిల్లా జడ్జ్ , మంచిర్యాల జిల్లా జడ్జ్ , చెన్నూర్ జడ్జ్ , కాటారం డి. ఎస్. పి రాంమోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

---

### సూర్య కథనానికి స్పందన

## ఒక్కటైన రెండు గ్రామాల జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లు

### ఎట్టకేలకు శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ ఎన్నిక

### శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా చదువు అన్నారెడ్డి



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన గత కొన్నిండ్లుగా ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండానే రెండు గ్రామాలకు చెందిన జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లంతా కలిసి..అందరినీ కలుపుకొని పోయి..జాతర ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించే వారిని ఎన్నుకునేవారు. కానీ..ఫిబ్రవరి 21, 22, 23న జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవం కోసం శుక్రవారం రెండు గ్రామాలకు చెందిన డైరెక్టర్లంతా శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసుకొని జాతర ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా నియమించుకునే తరుణంలో..కొందరు రాజకీయ నాయకులు ఈ జాతర ఉత్సవ కమిటీలో జోక్యం చేసుకోవడంతో జాతర ఉత్సవ కమిటీ ఎంపికలో కొంత జాప్యం జరిగింది. దీంతో డైరెక్టర్లంతా ఈ విషయాన్ని సూర్య రిపోర్టర్ దృష్టికి తీసుకురాగా..శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను సజావుగా జరిగేలా చర్యలు తీసుకోండి..స్పెషల్ అధికారులకు డైరెక్టర్ల విన్నపం అనే శీర్షిక కథనాన్ని ప్రచురించడంతో..మళ్లీ రెండు గ్రామాలకు చెందిన జాతర ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం రోజున శ్రీ సమ్మక్క-సారలమ్మ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసుకొని, ఎలాంటి రాజకీయ ప్రమేయం లేని సమర్థత గల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డైరెక్టర్లు ప్రకటించారు. జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా చదువు అన్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా మల్సాని నరసింగారావు, బుర్ర మహేందర్, ఎలేటి రాజిరెడ్డి, బుర్ర సదయ్యా, బండారి బొందయ్యా, రాజయ్యా, పడిదల జగ్గారావు, కొడారి ఓదెలు, సహాయ కార్యదర్శులుగా శనిగరపు లింగయ్యా, వెన్నెండ్ల రవి, చెక్క కొమురయ్యా, పసునూటి సార పాపయ్యా, కోశాధికారులుగా వీణవంక నవీన్ కుమార్, రక్తాన్ని గోపాల్ రావు, పడిదల నర్సింగారావు, వీణవంక రాజు, చింతకింది నగేష్, కనికిరెడ్డి మల్లయ్యా, వీణవంక రాజన్న, బండారి పోచయ్యా, ఓనపాకల బాబు, నల్లభీమ్ మల్లయ్యా, గాజుల దామోదర్, బత్తిని శంకరయ్యా, వీణవంక నిరంజన్, అన్న సదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.

# మహిళల అభివృద్ధి కోసం
# పెద్ద పీట వేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం



### ఎమ్మెల్సీ కవిత మతిభ్రమించి ప్రియాంక గాంధీ పైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటు
### రెండు ఎంపి స్థానాలలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలి
### తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రేవంత్రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు మహిళల అభివృద్ధి కోసం పెద్ద పీట వేసిందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అన్నారు. ఆదివారం వరంగల్ పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు హాజరైన్నారు. ఈ సందర్భంగా సునీతా రావు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా లోని రెండు ఎంపి స్థానాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించి కేంద్రంలోని రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. జిల్లా కమిటీలు, బ్లాక్, మండల కమిటీ అధ్యక్షులు, పట్టణ, వార్డు అధ్యక్షులు తమ కమిటీలను పూర్తి స్థాయిలో నియమించి క్షేత్ర స్థాయిలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. మహిళా మేనిఫెస్టో గురించి మహిళ అభిప్రాయాలను సేకరించి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలకు అత్యధిక



స్థానాలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వం త్వరలో ప్రకటించే కార్పొరేషన్ నియమకాలలో మహిళా కాంగ్రెస్ శ్రేణులకు అధిక సంఖ్యలో కేటాయించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి ని కలుస్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మతిభ్రమించి ఏఐసిసి జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ పైన ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. కవిత ప్రియాంక గాంధీ ని విమర్శించే స్థాయి కాదని ప్రియాంక గాంధీ గురించి ఇంకో సారి మాట్లాడితే ఊరుకునేది లేదని తెలిపారు. సమావేశంలో వవరంగల్ , జనగాం , జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, ఇందిరా, శ్రీదేవి, స్వప్న, సౌజన్య, పెద్ది సరిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఎంపీ ఆనంద్ కుమార్

ఆత్మకూర్ ఫిబ్రవరి 04,(సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులను కష్టసుఖాలలో అండగా ఉంటా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఎంపీ ఆనంద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గీసబోయిన యాదగిరి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలా, నాయకుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటా అండగా ఉంటామని భరోసానిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబాలకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పి ఓదార్చారు . ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రవి,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మార్క కిరణ్ గౌడ్, మంచిగా రవీందర్, తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

రాబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్ అన్నారు.మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్



పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ప్రభుత్వం పనితీరుపై ప్రజలు ఏ విధంగా హర్షిస్తున్నారని అన్నారు. ప్రజలను,మహిళలను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు.

## సేవారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన ఆత్మకూరి స్వామి యాదవ్



కాటారం, ఫిబ్రవరి 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన ఆత్మకూరి స్వామి యాదవ్ కు బహుజన సాహితి అకాడమీ వారు ప్రతి ఏటా నిర్వహించే అవార్డుకు ఎన్నికైనట్లు నేషనల్ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యానికి ముందుకు తీసుకెళ్లడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవలకు ఈ అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. కాటారం మండలం దామరకుంట గ్రామంలో భారీ వర్షాలకు ముంపుకు గురైన వాడలలో ప్రజలు అండగా ఉంటూ సహాయ సహకార కార్యక్రమాలు చేపట్టినందుకు ఈ అవార్డు ఇస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7 సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డును అందజేయున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతం, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటి ఐలయ్య తదితరులు ఉన్నారు.

## నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సమితి అధ్యక్షుడిగా రహమత్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం చెన్నారావుపేట సమితి అధ్యక్షుడిగా సయ్యద్ రహమత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షులు ఎల్. సంతోష్ తెలిపారు. ఆదివారం చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సమితి నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించారు.ఈ ఎన్నికలను ఎన్నికల అధికారి ఎర్ర శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట సమితి పరిధిలోని నెక్కొండ, దుగ్గొండి, చెన్నారావుపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న పంచాయతీరాజ్ నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చెన్నారావుపేట సమితి అధ్యక్షుడిగా సయ్యద్ రహమత్, అసోసియేట్ అధ్యక్షులుగా వీర్య, ఉపాధ్యక్షుడిగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా చరణ్ కృష్ణ, కోశాధికారి నీల, సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్, కో ఆప్షన్ సభ్యులుగా శంకరయ్య, మంజుల, మహిళా విభాగం సమితి అధ్యక్షురాలుగా స్వర్ణలత, మహిళ ప్రధాన కార్యదర్శిగా శైలజ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడహక్ కమిటీ కార్యదర్శి బోలేషావలి, నర్సంపేట సమితి అధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శి వనజ, పూర్ణచందర్ వెంకన్న, చంద్రకళ, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గాయపడిన వ్యక్తి మృతి



చిట్యాల, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన బండారు ఓదెలు మృతి చెందాడు. ఇటీవల మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన వర్లపల్లి ఓదెలు, బండారి ఓదెలు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తూ ఈనెల1న కైలాపూర్ శివారులో ఎదురెదురుగా ఢీ కొన్నారు. తీవ్రంగా గాయపడిన బండారి ఓదెలు ను కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఓదెలు ఆదివారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు బండారి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## సిపిఐ పార్టీలో చేరిన మాజీ ఉపసర్పంచ్



గార్ల ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ (సూర్య): మండల పరిధిలోని మద్దివంచ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ లావుడియ భీముడు నాయక్ ఆదివారం సిపిఐ పార్టీలో చేరారు. భీముడు నాయక్ కు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి పార్టీ కండువా కప్పి సభ్యత్వం అందజేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల కాలంలో భీముడు నాయక్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి రాజీనామా చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ మండల కార్యదర్శి జంపాల వెంకన్న సహాయ కార్యదర్శి రమేష్ బట్టు వీరన్న జనార్ధన్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు




చిట్యాల, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. ఆదివారం మండల శివారులో వాహనాలు తనిఖీ చేయగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు పట్టుబడినట్లు ఎస్సై చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన పడిదల దేవేందర్ రావు, అల్లం సమ్మయ్య లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇస్తాం



### 10 రోజుల్లో భూమిని చూపిస్తా వచ్చే జూన్ నెలలో ఇండ్ల పట్టాలు ఇస్తా జర్నలిస్టులకు ఎమ్మెల్యే దొంతి హామీ

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణంలో అర్హత గల జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్లు కట్టిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.పట్టణంలోని పాఖాల జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని అలాగే ఇండ్లు నిర్మాణం చేయాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ నిత్యం సమాచారాన్ని అందిస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకు సంబంధించిన భూమిని మరో 10 రోజుల్లో చూపిస్తానని పేర్కొన్నారు.అలాగే వచ్చే జూన్ నెలలో అందుకు అనుగుణంగా ఇండ్ల స్థలాల పట్టాలను అందిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు.గతంలో కేటాయించిన భూమిలో స్థలాల కేటాయింపులో సరైన క్లారిటీ లేకపోవడంతో మెడికల్ కళాశాలకు బదిలీ అయ్యిందని ఆయన పేర్కొన్నారు.ఇండ్ల స్థలాల పట్టాలను అందించడంతో పాటు,ఇండ్ల నిర్మాణం పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెళ్లి రవీందర్ రావు,నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్, కల్వల ఆనంద రావు, పాడేటి అశోక్, కుండె సురేష్, రడం శ్రీనివాస్ , వంచ రాజేందర్ రెడ్డి, వడ్లకొండ పవిత్రన్, కోదాటి గోపాలకృష్ణ, కందుల శ్రీనివాస్, సామల అనిల్, పిట్టల కుమారస్వామి, దుడ్డె వికాస్, మేరుగు మోహన్, ప్రసాద్ రెడ్డి, పెండెం శివానంద్, శీలం రమేష్, మహదేవుని జగదీష్, వడ్లకొండ రాజు, జూలూరి హరిప్రసాద్ గౌడ్,బుర్ర వేణు, గట్ల అమర్, కంచర్ల కుమార్, తాళ్ల పెల్లి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళా ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా నాయిని రాజేందరర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు హాజరైనారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి పని చేయాలన్నారు. నియోజకవర్గాలల్లో బలాలు , బలహీనతలను అంచనా వేసుకొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించే విధంగా నాయకులు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్, బీజేపి ఎత్తుగడలు తిప్పి కొట్టి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులు గెలవాలంటే బూత్ కమిటీలు కీలకమని , ప్రతి మండలంలో, డివిజన్ లో మండల కమిటీలు, డివిజన్ కమిటీలు వేయాలని చెప్పారు. ఒక వేళ వేయకుంటే త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మన ఎంపిలను గెలిపించుకోవాలని అన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేయాలన్నారు. సమావేశంలో వరంగల్ పార్లమెంట్ పరిధి లోని నియోజకవర్గ మండల అధ్యక్షులు , జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






### జాతీయ ఉపాధి హామీ పథకంఅర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి

### ఏపిఓ హరీష్

మల్హర్ రావు 4 మేజర్ న్యూస్ సూర్య : జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జాబ్ కార్డ్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఏ పీ ఓ హరీష్ కూలీలకు తెలిపారు. ఆదివారం రోజున తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో మిర్చి తోటలకు కూలి పనులకు వెళ్లిన మహిళలకు... వారి వద్దకు వెళ్లి.. అవగాహన కల్పించారు. దినసరి వేతనం 272 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, కూలీలకు వంద రోజుల పని కల్పించి 27200 రూపాయలు పొందగలరని విజ్ఞప్తి చేశారు. ఇందులో టెక్నికల్ అసిస్టెంట్ రేగ శేఖర్, ఫీల్ అసిస్టెంట్ మేడగాని రాజయ్య పాల్గొన్నారు.

## అంకన్నగూడెం బాల కుమారస్వామి జాతరకు

# గ్రామస్తులు సమాయత్తం



### జిల్లా వైద్య శాఖ అధికారి అల్లం అప్పయ్య ఆధ్వర్యంలో చర్చించిన పూజారులు

### పుస్తక రూపంలో బాల కుమారస్వామి జీవిత చరిత్ర

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్: ఆదివాసి సంప్రదాయ సంస్కృతిలో భాగంగా ప్రతి సంవత్సరం సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ములుగు మండలంలోని వెంకన్నగూడెం గ్రామంలో బాలగుముడు అలియాస్ బాల కుమారస్వామి జాతరను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. 2024 సంవత్సరంలో నిర్వహించుటకు గాను అంకన్నగూడెం వాస్తవిడైన ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లం అప్పయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు నిర్వహించే పూజారులు వాటాదారులుతో కలిసి నిర్వహించే తీరును ఆదివారం అంకన్నగూడెం గ్రామంలో సమావేశం చర్చించారు. బాల కుమారిస్వామి చరిత్రను పుస్తక రూపంలో జిల్లాలో గల ఆదివాసి సమాజానికి తెలియపరచుట కొరకు మహిపతి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజికల్ ఇండిజినెస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు కూడా పాల్గొని ఆదివాసి ఇలవేల్పుల గురించి మరీ ముఖ్యంగా బాల కుమారస్వామి చరిత్ర గురించి కూడా వివరించడం జరిగింది. పూజారులు గ్రామ పెద్దలు వడ్డేలు కలిసి మార్చి 6 నుండి 8 వరకు బాల కుమారస్వామి పండుగ నిర్వహించుటకు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెలు అల్లం సాంబయ్య, కర్ర బొడ్డే, యాపబుచ్చి రాములు, నిగమని కోటం బాలయ్య, శోభన్న, కోటం సారయ్య, కోటం బాలయ్య, కొట్టం కన్నయ్య, కొట్టం సమ్మయ్య, మరియు మాజీ సర్పంచ్ నారాయణ, ఎంపిటిసి సరస్వతి కృష్ణయ్యలు పాల్గొన్నారు.



## ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్ యూనియన్ అధ్యక్షులుగా భూక్య శంకర్ నాయక్ ఎన్నిక



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో సెంటర్ లో ఆదివారం శనిగపురం గ్రామ వీరారం తండా కు చెందిన భూక్య శంకర్ నాయక్ ను లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా భూక్య శంకర్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజులలో గిరిజన జాతి కోసం జరిగే పోరాటంలో ముందుండి తన వంతు పాత్ర పోషిస్తానని తెలియజేశారు.

## పక్కా ప్రణాళికతో బందోబస్తు నిర్వహణ

### అంతరాయం లేకుండా వాహనాల రాకపోకలు

### ఆరు లక్షల మంది భక్తుల దర్శనం

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



తాడ్వాయి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: మేడారం మహా జాతర ఇంకా 18 రోజులు మిగిలి ఉండగానే అమ్మ వార్ల దర్శనానికి భక్తులు భారులు తీరారు. ఆదివారం మేడారం జాతరకు మునుపెన్నాడు లేని విధంగా ఒక్క రోజే 6 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. పక్కా ప్రణాళికతో పూర్తి సంసిద్ధంగా ఉన్న పోలీస్ శాఖ 1000 మంది పోలీసులతో భారీ బందోబస్త్ ను సిద్ధం చేసారు.సుమారుగా 10000 వాహనాలు రాకపోకలు జరుపగా క్రమపద్ధతిలో వాహనాలను మల్లించి పార్కింగ్ స్థలాలకు మళ్లించామని జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐ సీసీటీవీ నిఘా నేత్రాల ద్వారా వాహనాల రాకపోకలను గమనిస్తూ ఊరటం కాల్వపల్లి పార్కింగ్ స్థలాలకు వాహనాలు మళ్ళించారు. గద్దెల ప్రాంగణాన్ని, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాల పరిసరాలను మేడారం కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షిస్తూ సిబ్బందికి ఎప్పటికప్పుడు వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు చేస్తూ 13 ప్రధాన సెక్టార్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించే విదంగా డ్రోన్ కెమెరా తో సమస్యాత్మక ప్రాంతాలను ద్విచక్ర వాహనాల ద్వారా చేరుకొని పరిస్థితిని చక్కదిద్ది బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఓ ఎస్ డి అశోక్ కుమార్, ఏ ఎస్ పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, డి ఎస్ పి రవీందర్,ఇతర జిల్లాల సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.



# ఒత్తిడి దూరం చేయటానికి క్రీడలు ఉపయోగపడతాయి

### మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 4 ,సూర్య న్యూస్: నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడిని దూరం చేయటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు హనుమకొండ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం హెడుప్స ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన మూడు రోజుల క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ఎంత ప్రధానమైనదో ఆటలు కూడా అంతే ప్రాముఖ్యత వహిస్తాయని అన్నారు. నిత్య జీవితంలో ఒత్తిడి శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు .ఆటల్లో ప్రావీణ్యత సంపాదించడం ద్వారా పేరు ప్రతిష్టలతో పాటు దేశానికి ప్రాతినిథ్యం వహించవచ్చు అని అన్నారు . ప్రైవేట్ పాఠశాలల సంఘం ఇలాంటి పోటీలు నిర్వహించటం విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు . భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించాలని తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సభ కు అధ్యక్షత వహించిన సంఘమ అధ్యక్షుడు వర్ధమాన్ జనార్ధన్ మాట్లాడుతూ 1500 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. తాళ్ల పద్మావతి కరస్పాండెంట్ మల్లేశం వంశీ తదితరులు ఎంతగానో సహకరించాలని పేర్కొన్నారు. బహుమతులను అందజేసిన రమణారెడ్డి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాన కార్యదర్శి వెంకటరమణ సలహాదారుడు టీ బుచ్చిబాబు హెడుప్సా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. సహకరించిన సభ్యులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు . ముగింపు కార్యక్రమంలో తాళ్ల వంశీ , కార్పొరేటర్ సోదా కిరణ్ , సంఘం నాయకులు శంకర్. వేణుమాధవ్. వెంకట్ రెడ్డి సతీష్ రామారావు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ పోటీల విజేతలకు దాస్యం వినయ భాస్కర్ బహుమతి చేశారు అంతకు ముందు జరిగిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.





# పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అద్భుతం

ఏటూరు నాగారం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం అనేది ఒక అద్భుత గట్టమని అతిధులుగా పాల్గొన్న కాకులమర్రి లక్ష్మీనరసింహారావు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1990 91 విద్యా సంవత్సరానికి చెందిన ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు 33 సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ముందుగా గతంలో విద్యాబోధన చేసిన గురువులను పాఠశాలల్లోకి ఆహ్వానించగా సరస్వతి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఎనిమిది మంది గురువులు సమావేశానికి హాజరుకాగా వారిని వేదికపై అలంక అలంకరింపజేసి వారిని మేమంటూ శాలువాలతో ఘనంగా సన్మానించి పూజించారు. అనంతరం సభ అధ్యక్షతగా గురువులు కె ఎస్ రావు వహించగా అతిధులుగా పాల్గొన్న లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ మేము 25 సంవత్సరాలకే సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. సుమారుగా వందమంది తో మూడు రోజులపాటు








చదువుకున్న పాఠశాలలో ఉండి సమావేశాన్ని నిర్వహించుకున్నామన్నారు. ఇలాంటి సమయం లు ఒక అద్భుత ఘట్టాలని చదువుకున్న రోజుల్లో మన చిలిపి చేష్టలను గుర్తుచేస్తాయన్నారు. కానీ ప్రస్తుతం పోటి ప్రపంచం తయారైందన్నారు. మీ పిల్లల్ని క్రమ పద్ధతిలో పెంచాలన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం జరిగే దారుణాలు మన కళ్ళ ముందు ఉన్నాయన్నారు. వాటికి దూరంగా పిల్లల్ని పెంచాలన్నారు. తల్లులు వారి పిల్లలపై ఎక్కువగా బాధ్యత వహించాలన్నారు. ఎంతోమంది విద్యార్థులకు ఈ పాఠశాల విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను యోగ్యులుగా చేసిందన్నారు. ఎవరు ఈ పాఠశాలను మర్చిపోలేరు అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు సమస్యలను నా దృష్టికి తీసుకురాగా పది లక్షల రూపాయలను ప్రభుత్వం ద్వారా నిధులు అందేలా చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కోసం కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్యులువరప్రసాదరావు మాట్లాడుతూ 40 సంవత్సరాల అనుభవంలో ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది నాకు దక్కలేదు అన్నారు. మీరు చాలా అదృష్టవంతులన్నారు. ఈ కాలంలో కొంతమంది పిల్లలు వారి తల్లిదండ్రులను విస్మరిస్తున్నారని తెలిపారు కానీ మీరు క్రమశిక్షణతో మీ పిల్లల్ని పెంచాలన్నారు అమెరికాలో అంత ఒంటరి జీవితమేనని ఒకరికి ఒకరు సంబంధం ఉండదు అన్నారు సామాజిక బాంధవ్యాలు ఉంటేనే శేష జీవితం అందంగా ఉంటుందన్నారు గురువులను స్థానం బ్రహ్మస్థానమని అది ఎవరు మర్చిపోలేరు అన్నారు అనంతరం ఎంజీఎం హెచ్ ఓ డి వైద్యులు బిక్షపతి రావు మాజీ ఎమ్ఆర్ఓ నూతి భాగ్యాలు పాఠశాలలతో ఉన్న వారి అనుభవాలను తెలియజేసుకున్నారు కాగా ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థి కాకుల మర్రి ప్రదీప్ కుమార్ మైక్ సెట్ బహుమతిగా అందించారు. అనంతరం పూర్వ విద్యార్థులు కలిసి పాఠశాల అభివృద్ధి కోసం కొన్ని నిధులను సమకూర్చారు. ఈ సమ్మేళనానికి ఉపాధ్యాయులు ఎన్ కిషన్ రావు, ఎం నరసింహ రాములు, రాజశేఖర్ ,వరలక్ష్మి, చంద్రమౌళి, సుధాకర్, వేణుగోపాల్ ,దశరథం, ప్రస్తుత జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు లతోపాటు పూర్వ విద్యార్థులు కాకులమర్రి ప్రదీప్ గోరంట్లసత్యం ,శిరీష, ఇర్స వడ్ల బిక్షపతి, బ్రహ్మానంద చారి, శ్రీనివాసరాజు, కిషోర్, రామ్మూర్తి, శ్రీనివాస్, బాలరాజు, సురేష్, రాజేందర్ లతోపాటు సుదూర ప్రాంతాల నుండి సుమారు 120 మంది పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు సమ్మేళనంలో పాల్గొన్నారు.

# రాబోయే వేసవికి గ్రామాల్లో నీటి సమస్యలు రాకుండా చూడాలి

**విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: రాబోయే వేసవికి గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా అధికారులు చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ పున్నం లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు.విధుల్లో అధికారులు అలసత్వం వహిస్తే తప్పక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రాబోయే వేసవి కి గ్రామాల్లో నీటి సమస్యలు రాకుండా చూడాలని, కొత్తగా నియమితులైన ప్రత్యేక అధికారులు గ్రామాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశానికి హాజరు కాని అధికారులపై తీర్మానం చేసి చర్యలు చేపడతామని హెచ్చరించారు. త్వరలోనే ఆరు గ్యారంటీ పథకాలు అమలవుతాయని ప్రజలెవరు అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. అనంతరం పదవి కాలం ముగిసిన సర్పంచ్ లకు ఎమ్మెల్యే సన్మానం చేశారు. ఈ




కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ ఆశలత, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో సురేందర్, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.




**పది, ఇంటర్‌లో 100 శాతం**

# ఉత్తీర్ణత సాధించాలి

కాటారం, ఫిబ్రవరి 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని గురుకుల బాలుర కళాశాలను ఆదివారం గిరిజన గురుకుల సంక్షేమ శాఖ రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ అధికారి శంకరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో అధ్యాపకులతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా బోధన జరగాలన్నారు. ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి 60 శాతానికి పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా, మెరుగైన ఫలితాలకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు శ్రమకు తగిన గుర్తింపు తేవాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ గురుకులం సూచనలు, ఆదేశాల మేరకు పక్క ప్రణాళికలతో రాబోవు పబ్లిక్ పరీక్షల్లో పది, ఇంటర్ లో 100% ఫలితాల కోసం శ్రమిస్తున్నామని ఉత్తమ ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హరిగోప్పల రాజేందర్, ఉపాధ్యాయులు బి రాజు, సిరిసిల్ల శ్రీనివాస్, జి రాకేష్, సాయి లక్ష్మి, సంధ్యారాణి, స్వప్న, సంపత్, కృష్ణమాచారి, గోపాలకృష్ణ, సంతోష్, రాజేశ్వర స్వామి, సర్దార్ సింగ్, రామకృష్ణ, రాజయ్య, నరసింహ, పిడి మంతెన శ్రీనివాస్, ఏ ఎన్ ఎం ప్రీతి విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులో భాగంగానే అవిశ్వాసం

**ఆ ఆలోచన వారి విజ్ఞతకే వదిలేస్తున్న**

**ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన**

**గండ్ర వెంకటరమణారెడ్డికి రుణపడి ఉంటా**

**4 ఏళ్లుగా సహకరించిన రైతులకు, ధన్యావాదాలు**

**గణపురం పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



గణపురం ఫిబ్రవరి 04 మేజర్ న్యూస్ సూర్య: కక్ష సాధింపులు భాగంగానే తనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నారని గణపురం పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చైర్మన్ ఎన్నికల్లో టిఆర్ఎస్, ఏఐఎఫ్బి ఇతర రాజకీయ పార్టీల పరస్పర ఒప్పందంతో ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజలకు పార్టీలకతీతంగా సేవచేస్తూ ఛైర్మన్ గా కొనసాగుతున్న నాపై అవిశ్వాసం పెట్టడం అధికార పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్య అని, నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర చేస్తున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని, నాకు ఛైర్మన్ గా అవకాశం కల్పించిన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు, నాకు దైవ సమానులైన గండ్ర వెంకటరమణారెడ్డి-జ్యోతి లకు జీవితాంతం రుణపడి ఉంటానని గణపురం పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. ఛైర్మన్ ఎన్నికల్లో ఏకగ్రీవానికి సహకరించిన వివిధ పార్టీ నాయకులకు, గత నాలుగు సంవత్సరాలు నాకు సహకరించిన పాలకవర్గ సభ్యులకు, కార్యాలయ సిబ్బందికి, అధికారులకు, పార్టీ పెద్దలకు, ముఖ్యంగా గణపురం మండల రైతులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాకు ఎప్పుడు ఏ అవకాశం ఉన్నా ప్రజా సేవలో మీకు సేవ చేస్తానని, నన్ను నమ్ముకున్న వారికీ నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే అనుచరులు నాపై దాడి చేసిన సమయంలో నాకు అండగా ఉన్న నా సహచర మిత్రులపై, పార్టీ కుటుంబసభ్యులపై అక్రమ కేసులు పెడుతున్నారని, పోలీసుల ను ఇబ్బంది పెట్టి మాపై కేసులు పెట్టడం సరైన విధానం కాదని, ఎమ్మెల్యే అనుచరుల నుండి నాకు ప్రాణహాని ఉందని, వారి నుండి నాకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు.